క్లుప్తంగా

ఉద్యోగుల సంఘం క్యాలెండర్ల ఆవిష్కరణ



క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ

కోడుమూరు రూరల్: ఏపీ పంచాయతీరాజ్ నాల్గో తరగతి ఉద్యోగుల సంఘం క్యాలెండర్లను ఆదివారం కోడుమూరు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీపీ గాడి రూతమ్మ, వైస్ ఎంపీపీ విజయకుమార్ రెడ్డి, ఎంపీడీఓ రాముడు చేతుల మీదుగా ఆ సంఘం జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ ఇస్మాయిల్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంఈఓ తైమూర్‌బాషా, ఏపీఓ మోదీన్‌బాషా, ఎంపీటీసీ సభ్యులు చాముండేశ్వరి, మాదుగుండు మణి, సీనియర్ అసిస్టెంట్ గోపాలక్రిష్ణ, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కాటసాని ప్రత్యేక పూజలు



పూజలు చేస్తున్న కాటసాని

కల్లూరు: కర్నూలు దేవనగర్‌లోని సత్యనారాయణ స్వామి దేవాలయంలో వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట కార్పొరేటర్ లక్ష్మీకాంతరెడ్డి, నాయకులు హనుమంతురెడ్డి, తిరుమలేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

సి.బెళగల్: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జ్ తహసీల్దార్ పురుషోత్తం అన్నారు. మండల ప్రజలు సమస్యలపై అర్జీలు సమర్పించవచ్చని తెలిపారు. అన్ని శాఖలకు చెందిన అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు.

పంచాయతీ కార్యదర్శికి అవార్డు



కలెక్టర్ నుంచి అవార్డు అందుకుంటున్న హేమంత్ కుమార్‌రెడ్డి

కర్నూలు(రూరల్): ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా పసుపల గ్రామ కార్యదర్శి వై.హేమంత్ కుమార్‌రెడ్డి ఆదివారం కలెక్టర్ రంజిత్ బాషా చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. కర్నూలులో జరిగిన గణతంత్ర వేడుకల్లో అవార్డు అందుకున్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించాలి

కర్నూలు (టౌన్): ఈ నెల 27వ తేదీ నుంచి 30వ తేదీ వరకు అనంతపురం పట్టణంలో నిర్వహిస్తున్న 14వ సబ్ జూనియర్ రాష్ట్రస్థాయి బాలికల హాకీ పోటీల్లో సత్తా చాటాలని హాకీ కర్నూలు అసోసియేషన్ కార్యదర్శి దాసరి సుధీర్ స్పష్టం చేశారు. ఆదివారం స్థానిక స్పోర్ట్స్ అథారిటీ స్టేడియంలో క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం రాష్ట్ర పోటీల్లో పాల్గొనే జట్టును ఆయన ప్రకటించారు. జట్టులో శిరీషా, రాజేశ్వరి, అనిత, శ్రీలక్ష్మి, మౌనిక, మాలతి, మధుమతి, మమత, యామిని, ధనుష, ఆలియా, జెరుషా, శ్రీ పూజిత, శ్రీవల్లి ఉన్నారు.

లక్ష్య సాధనకు కృషి చేయాలి

కర్నూలు (టౌన్): ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకుని క్రమం తప్పకుండా సాధన చేస్తే సాధ్యం కానిది ఏదీ లేదని జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు రామాంజనేయులు సూచించారు. ఆదివారం స్థానిక స్పోర్ట్స్ అథారిటీ స్టేడియంలో జిల్లా సిటీ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు బెల్ట్ గ్రేడింగ్ సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఆయన మాట్లాడుతూ.. కరాటేతో ఆరోగ్యం, ఆత్మస్థైర్యం, విద్యార్థినీ, విద్యార్థుల్లో చురుకుదనం అలవడుతుందన్నారు. అనంతరం బెల్టులు, ప్రశంసాపత్రాలు ప్రదానం చేశారు. ఏపీ కరాటే అసోసియేషన్ అధ్యక్షుడు కోల ప్రతాప్, కరాటే మాస్టర్ ప్రణీత్, బాలాజీ పాల్గొన్నారు.

బంజరు భూముల్లోనూ పంటల సాగు సాధ్యమే

కర్నూలు(అగ్రికల్చర్): బంజరు భూముల్లో తగిన యాజమాన్య పద్ధతులు పాటిస్తే, వాటిలో ఉత్పాదకతను పెంచుకోవచ్చని ఆత్మ డిప్యూటీ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీలత తెలిపారు. ప్రధానంగా చవుడు నేలలను బాగు చేసుకోవడానికి పాటించాల్సిన పద్ధతులపై అవగాహన కల్పించారు. ఆదివారం కలెక్టరేట్‌లోని వ్యవసాయ శాఖ సమావేశ మందిరంలో దేశీ డిప్లొమా కోర్సు కింద ఇన్‌పుట్ డీలర్లకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో డీపీపీ పాల్గొని చవుడు నేలలను బాగు చేసుకోవడానికి తగిన సూచనలు ఇచ్చారు. బనవాసి కేవీకే శాస్త్రవేత్త శిరీష, విశ్రాంత జేడీఏ జయచంద్ర మాట్లాడారు. వివిధ మండలాల ఇన్‌పుట్ డీలర్లు పాల్గొన్నారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

- ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు
- జాతీయ జెండాను ఆవిష్కరించిన అధికారులు



చనుగొండ్ల ప్రాథమిక పాఠశాలలో ఎంపీపీ సునీత..



గూడూరు ఎంపీడీఓ శివనాగప్రసాద్



కోడుమూరులో జెండా వందనం చేస్తున్న ఎంపీడీఓ రాముడు



కోడుమూరు: పిరమిడ్ ఆకారంలో విద్యార్థులు



కోడుమూరు: జెండా వందనం చేస్తున్న తహసీల్దార్ వెంకటేష్ నాయక్

కోడుమూరు రూరల్: కోడుమూరు నియోజకవర్గంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలపై మువ్వన్నెల జాతీయ జెండా రెపరెపలాడింది. కోడుమూరు తహసీల్దార్ కార్యాలయంలో వెంకటేష్‌నాయక్, పోలీస్‌స్టేషన్‌లో సీఐ తబ్రేజ్, ఎస్ఐ శ్రీనివాసులు జెండావిష్కరించి గణతంత్ర దినోత్సవం గొప్పతనాన్ని సిబ్బందికి వివరించారు. అలాగే మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ రాముడు, గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఈఓ అజయ్ భాస్కర్ జెండా ఆవిష్కరించారు. కోడుమూరులోని నాగార్జున హైస్కూల్ విద్యార్థులు పిరమిడ్ నిర్మించి అబ్బురపరచగా, రామన్ హైస్కూల్ విద్యార్థులు 60అడుగుల జెండాతో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.

గూడూరు తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రామాంజినేయులు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ తిమ్మప్ప, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ శివనాగప్రసాద్, ఎంపీపీ సునీత హెచ్‌ఎంతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు.

-సి.బెళగల్: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ రాణెమ్మ, ఎంపీపీ బొంతుల మునెప్ప, తహసీల్దార్ కార్యాలయంలో ఇన్‌చార్జ్ తహసీల్దార్, డీటీ పురుషోత్తం, స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ తిమ్మారెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు. వెలుగు కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఎంఎంఎస్ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, అకౌంటెంట్ గోవిందు, వీఓఏలు పాల్గొన్నారు. అలాగే బీఆర్ అంబేడ్కర్ గురుకుల, కేజీబీ పాఠశాలలో ప్రిన్సిపాల్ బలరాముడు, ఎస్ఓ జ్యోతి ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. సి.బెళగల్, పోలకల్ సచివాలయాల్లో పంచాయతీ కార్యదర్శి సునీల్ రాణి, సర్పంచ్ పాండురంగన్న జెండా ఆవిష్కరణ చేశారు. మోడల్ స్కూల్ పాఠశాలలో వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ వంశీమోహన్ బహుమతులు ప్రదానం చేశారు.

-కర్నూలు(రూరల్): మండల పరిధిలోని పంచలింగాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు జెండాను ఆవిష్కరించారు. స్వాతంత్ర్య సమరయోధులను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. కర్నూలు ఆర్డీఓ కార్యాలయంలో కిడారి సందీప్ కుమార్, తహసీల్దార్ కార్యాలయంలో ఇన్‌చార్జ్ తహసీల్దార్ వెంకటలక్ష్మి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ రఘునాథ్ జెండాను ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ డి.వెంకటేశ్వరమ్మ, ఏపీఓ మధుబాబు, ఎంఈఓ వినోద్ కుమార్, డీటీ శివకుమార్, సర్వేయర్ సుధాకర్ పాల్గొన్నారు.



వెలుగు కార్యాలయంలో..



సి.బెళగల్ సచివాలయ ఆవరణలో..



సి.బెళగల్: మాట్లాడుతున్న ఎంపీడీఓ రాణెమ్మ, ఎంపీపీ బొంతల మునెప్ప



సి.బెళగల్: జెండావందనం చేస్తున్న ఎస్ఐ



జెండాకు వందనం చేస్తున్న గూడూరు ఎస్ఐ

ఘనంగా గణతంత్ర వేడుకలు

పాణ్యం: నియోజకవర్గ వ్యాప్తంగా గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా మండలాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కార్యాలయాల వద్ద అధికారులు, ప్రజాప్రతినిధులు జెండాను ఎగురవేశారు. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ నరేంద్రనాథరెడ్డి జెండాను ఆవిష్కరించారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల గురించి వివరించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఉసేన్‌బీ, ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. ఎంఈఓ, వ్యవసాయ కార్యాలయాల వద్ద అధికారులు జెండా ఆవిష్కరించారు. లిటిల్ జ్వాలా స్కూల్ కరస్పాండెంట్ లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో విద్యార్థులు జెండాతో ర్యాలీ చేశారు. ఆర్‌జీఎం ఇంజినీరింగ్ కాలేజీలో చైర్మన్ శాంతిరాముడు జెండాను ఆవిష్కరించారు. విద్యార్థుల నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఉత్తమ సేవకు గాను పాణ్యం ఎస్ఐ నరేంద్రనాథరెడ్డి కలెక్టర్ నుంచి అవార్డు అందుకున్నారు.

అంబరాన్నంటిన సంబరం

కల్లూరు: కల్లూరు గ్రామీణ, అర్బన్ ప్రాంతాల్లోని పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. కల్లూరు అర్బన్ 27వ వార్డు అబ్బాస్ నగర్‌లో ప్రభుత్వ పెన్షన్స్ నిర్వహించిన వేడుకలకు ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అత్యున్నతమైన రాజ్యాంగాన్ని దేశానికి అందించిన మహనీయుడు బాబాసాహెబ్ అంబేడ్కర్ ఆశయ సాధన కోసం కృషి చేద్దామన్నారు.

- కర్నూలు నగర మేయర్ బీవై రామయ్య గణేష్ నగర్‌లోని తన క్యాంపు కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగరవేశారు. కార్పొరేటర్లు లక్ష్మీకాంతరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.
- కల్లూరు తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఆంజనేయులు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ నాగశేషాచలరెడ్డి మువ్వనెల జెండాను ఎగరవేశారు.
- కల్లూరు అర్బన్ ముజఫర్ నగర్‌లోని టి. నరసింహయ్య స్మారక గ్రంథాలయం కమిటీ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. గ్రంథాలయ అధ్యక్షుడు ప్రభాకర్, సుధాకరప్ప, తారక రాముడు, సికిందర్ పాల్గొన్నారు.
- స్థానిక బీజేపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు నాగరాజు యాదవ్, రామాంజనేయులు, చెన్నయ్య, మధు పాల్గొన్నారు.
- దూపాడులోని కేవీ సుబ్బారెడ్డి కాలేజీలో చైర్మన్ సుబ్బారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. భారత రాజ్యాంగ ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు.
- గడివేముల: మండల వ్యాప్తంగా గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఎంపీడీఓ కార్యాలయం వద్ద జెడ్పీటీసీ సభ్యుడు ఆర్‌బీ చంద్రశేఖరరెడ్డి, ఎంపీపీ నాగమద్దమ్మ, ఎంపీడీఓ వాసుదేవ గుప్తా, ఎంపీటీసీ సభ్యుడు మహేశ్వరరెడ్డి, గడివేముల సచివాలయం పంచాయతీ కార్యదర్శి అంకన్న, ఉప సర్పంచ్ బాలచెన్ని జెండాను ఎగురవేశారు. అలాగే తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వెంకటరమణ, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ నాగార్జునరెడ్డి జెండా వందనం చేశారు. మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ శైలజ, కస్తూర్బాలో స్పెషల్ ఆఫీసర్ రుబీనా వేడుకల్లో పాల్గొన్నారు. పీహెచ్‌సీలో డాక్టర్ కిరణ్‌కుమార్ జెండాను ఆవిష్కరించారు.
- ఓర్వకల్లు: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలల్లో అధికారులు, హెచ్ఎంలు జాతీయ జెండాను ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ విద్యాసాగర్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ శ్రీనివాసులు, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ సునీల్ కుమార్, సీఎల్‌ఆర్‌సీ కార్యాలయంలో జెడ్పీటీసీ సభ్యుడు రంగనాథ్‌గౌడు, వ్యవసాయ కార్యాలయంలో ఏఓ సుధాకర్, ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ప్రిన్సిపాల్, సచివాలయం వద్ద మండల కన్వీనర్ గోవింద్ రెడ్డి జెండా ఎగరవేశారు. స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను కొనియాడారు.



క్యాంపు కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న మేయర్ రామయ్య



విద్యార్థులతో ఎంపీపీ హుసేన్‌బీ



కల్లూరు అర్బన్ 27వ వార్డులో జెండాకు సెల్యూట్ చేస్తున్న ఎమ్మెల్యే చరితారెడ్డి



కల్లూరు: చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు



గడివేముల: జెండాను ఎగురవేస్తున్న తహసీల్దార్



కల్లూరు తహసీల్దార్ కార్యాలయంలో..



పాణ్యం: మాట్లాడుతున్న తహసీల్దార్ నరేంద్రనాథరెడ్డి



ఎంపీడీఓ కార్యాలయంలో..



పాణ్యంలో విద్యార్థుల ర్యాలీ



గణతంత్ర వేడుకల్లో జెడ్పీటీసీ, ఎంపీపీ



ఓర్వకల్లు: జెండాకు సెల్యూట్ చేస్తున్న తహసీల్దార్

కూటమి అరాచకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

- మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి



కాటసానిని సన్మానిస్తున్న పార్టీ నాయకులు

గడివేముల: కూటమి నాయకుల అరాచకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. పార్టీలో వివిధ అనుబంధ విభాగాల పదవులు పొందిన వారు ఆదివారం కాటసానిని ఆయన నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ గడివేముల మండల అధ్యక్షుడు బొంతల మధుసూదన్, జిల్లా సెక్రటరీ యేలంపెల్ల రాంభూపాల్ రెడ్డి, రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు వంగాల మహేశ్వరరెడ్డి శాలువాలు కప్పి సత్కరించారు. అనంతరం కాటసాని శివ నరసింహారెడ్డిని కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయకుండా ఉండటాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కూటమి నేతలు చేస్తున్న అరాచకాలను ప్రజలకు వివరించాలన్నారు. వైఎస్సార్‌సీపీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. జెడ్పీటీసీ సభ్యుడు ఆర్‌బీ చంద్రశేఖరరెడ్డి, సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు పోగుల చంద్రశేఖరరెడ్డి, నాయకులు దేశం నాగేశ్వరరెడ్డి, వెంకటేశ్వర్లు, సీవీ రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

వీహెచ్‌పీ సేవా కార్యక్రమాలను విస్తృతం చేయాలి

కర్నూలు కల్చరల్: వీహెచ్‌పీ సేవా కార్యక్రమాలను విస్తృతం చేయాలని వీహెచ్‌పీ క్షేత్ర సంఘటన కార్యదర్శి గుమ్మల్ల సత్యం పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక టీజీ గోపాల్ శెట్టి సమావేశ భవనంలో వీహెచ్‌పీ విశేష సంపర్క విభాగం రాష్ట్రస్థాయి కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వీహెచ్‌పీ ఏర్పాటై 60 ఏళ్ల పూర్తయిన సందర్భంగా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. సామాజిక, ధార్మిక, ఆధ్యాత్మిక కార్యక్రమాల గురించి గ్రామగ్రామాన వివరించాలన్నారు. వీహెచ్‌పీ రాష్ట్ర అధ్యక్షుడు నందిరెడ్డి సాయిరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో, ప్రధాన నగరాల్లో అన్ని వర్గాలతో కలిపి ఆత్మీయ సమ్మేళనాలను నెల నెలా నిర్వహించాలన్నారు. వీహెచ్‌పీ విశేష సంపర్క విభాగం రాష్ట్ర ప్రముఖ్ ప్రతాప్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ లక్కిరెడ్డి అమర సింహారెడ్డి, జిల్లా ప్రముఖ్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వీహెచ్‌పీ రాష్ట్ర అధ్యక్షుడు నందిరెడ్డి సాయిరెడ్డి



ఇనగండ్లలో సాగు చేసిన ధనియాల పంట (ఇన్‌సెట్) పూత

కనువిందుగా ధనియాల పంట

మండల పరిధిలోని మారందొడ్డి, బురాన్‌దొడ్డి, పోలకల్, బ్రాహ్మణదొడ్డి, ముడుమాల, ఇనగండ్ల తదితర గ్రామాల్లో రైతులు ధనియాల(కొత్తిమీర) పంట సాగు చేశారు. పంట పూతకు రావడంతో మొత్తం తెల్లటి పూదోటను తలపిస్తూ కనువిందు చేస్తున్నాయి. శ్వేత వర్ణంతో ఆకర్షణీయంగా.. మంచి సువాసనతో అటువైపు వెళ్లే వారిని ఆకట్టుకుంటున్నాయి.

-సి.బెళగల్

నేడు నగరంలో విద్యుత్ కోతలు

కర్నూలు న్యూసిటీ: కల్లూరు ఇండస్ట్రియల్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు చేపడుతున్న కారణంగా సోమవారం ఉదయం 9:30 గంటల నుంచి 10:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ శేషాద్రి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. దీంతో ఆ సబ్‌స్టేషన్ పరిధిలోని కల్లూరు ఎస్టేట్, ముజఫర్ నగర్, విఠల్‌నగర్, ఆదిత్య నగర్, పోలీస్ కాలనీ, నాగిరెడ్డి నగర్, షరీఫ్ నగర్, రామచంద్ర నగర్, కస్తూరి నగర్, గుత్తి పెట్రోల్ బంక్ ఏరియా, వెంకటాద్రి నగర్, శ్రీరామ కాలనీలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని వెల్లడించారు.